# అగ్రహారాలూ - శ్రమక్షేత్రాలూ...

కథనం

జయధీర్ తిరుమలరావు

**జం**తువులు మనుషులకన్నా గొప్పవి. అందుకే మనుషులు వాటిని ప్రేమిస్తారు. మనుషుల్ని అవి ఏమాత్రం ప్రేమిస్తాయో? ఏ అవసరం కోసం ప్రేమిస్తాయో?

జీవిక కోసం అనాది అనుబంధాలు కొన్ని... విశ్వాసాలు కొన్ని...

ఒకరి అవసరాలు ఒకరు తీర్చలేకపోతే మాత్రం పేచీలు తప్పవు. ప్రేమించిన నేస్తాలని- ప్రేమతో నిమిరే హస్తాలే అకస్మాత్తుగా అట్లకాడలవుతాయి.

ఐనా మనిషినే నమ్ముకున్నాయి జంతువులు.

మనిషి మాత్రం వాటిని బోనులోపెట్టి అమ్ముతుంటాడు.

చల్లలమ్మని కాలంలో కుక్కల్ని అమ్మలేదు.

పాలమ్ముకునే (ఒక తల్లి పాలు తప్ప) నాటికి మనిషి అమ్ముకోని జంతువే లేదు.

చాలాకాలంగా తేలని ప్రశ్న ఒకటుంది.

పిల్లి గొప్పా - కుక్క గొప్పా?

రెంటికి అభిమాన సంఘాలున్నాయి. రెంటికి విడివిడి సౌజన్య దాతలున్నారు. రెంటిలో హెచ్చుతగ్గులు చూసే మనుషులున్నారు.

మనుషుల తత్వం అనే కరెన్సీకి పిల్లి - కుక్క రెండు పార్శ్వాలు. రెండు స్వభావాలకి అవి రెండు ప్రాతినిధ్యాలు.

పిల్లి సాధుజీవి. కుక్క విశ్వాసి. ఒకటి ఇంటిలోనిది. మరోటి ఇంటిబయటిది. పరభాషలో సెలవిస్తే ఇన్‌సైడర్! ఔట్‌సైడర్. పిల్లిది ఇన్నర్ కోటరీ. కుక్కది ఔటర్ కేటగిరీ.

వర్గస్వభావం అంటారుగాని - ఈ దేశంలో అంతకుమించిన వైరి భావం ఒకటుంది. అది మంచం పొత్తు కంచం పొత్తు అనే సూత్రం. ఈ సూత్రం భారతీయులు ఒకరినొకరు ఆలింగనం చేసుకోకుండా చేసింది. భారతజాతి ఒక్కటనే జాతి భావన అప్పటినుండే తోక ముడిచింది.

ఈ అనాది విభజన ఏనాటికైనా అతుక్కుంటుందా?


అతకని పక్షంలో అప్పటిదాకా రాంరాంలే! తప్ప- రా! రా! రండనే స్వాగతాలకి తావుండదు.

మనుషుల మధ్య పొత్తు భావన ఎదగకపోడానికి కారణం - పిల్లీ, ఎలుకల మనస్తత్వ తాదాత్మ్యత కూడా ఒక కారణమా?

కుక్కలో సాధుత్వం - పిల్లిలో విశ్వాసం ఉండవచ్చు. అంత మాత్రాన పిల్లి కుక్క కాదు - కుక్క పిల్లీ కాదు. వాటి ముందు ఆ మాటంటే అవి ఊర్కొన్నా - మనిషి వాటికన్నా ముందే పిల్లివలె మీదపడి రక్కుతాడు. కుక్కవలె అరుస్తాడు.

పిల్లీ కుక్కల పితలాటకం దేశ, బృంద, సమూహ కాలాలను బట్టి ఉంటుంది. మనిషినే జనరలైజ్ చేయలేం. ఇక జంతువులనెలా చేయగలం?

మనుషుల్లోలాగే వీటిల్లో జాతుల్ని కనిపెట్టాడు మనిషి. ఇలా రెండు జంతువుల్ని కలిపి మాట్లాడుతుంటే పిల్లి, కుక్కలకే కాకుండా ముఖ్యంగా మనిషికే ఎక్కువ కోపం వచ్చేస్తుంది. ఆ తరువాత జరగబోయేది లోగడ నుండీ తెలుసు కాబట్టి ఇక్కడ ఒక్కొక్కదాని గురించి విడిగా మాట్లాడుకుందాం.




## మార్జాలపర్వం

కొన్ని అడవిలో ఉన్నా- ఇంటిలో నివసించే వాటినే పిల్లులంటాం.

పాలు పెరుగున్న గృహాలే పిల్లుల మకాం.

పాలు పెరుగు తాగకూడని జాతుల ఇళ్లకి దూరంగా జంగం పిల్లులుంటాయి. ఇంట్లో పాలు పెరుగు ఉండగూడని ఇంట్లో పెరగవవి. పాలు పెరుగు తాగకూడదనే ఆంక్షలున్న కులాలు గల దేశం భూగోళంపై మనదే. అంతర్జాతీయ మానవ ఉల్లంఘనల దేశం ఇది. సరే. ఎవరింట్లోనైతే పాలు కదిలే గిన్నెలుంటాయో ఆ ఇంట్లోనే పిల్లులు పెరుగుతాయి. తమ మెడమీద

దువ్వుతూ వాళ్ళు తినే ఎంగిలి పెరుగన్నం వేసేవారికే మచ్చికవుతాయి. పిల్లలకు పోసే పాలు వంటింట్లో, వసారాలోనో కింద పడితే వెంటనే గతకడానికి పిల్లులు సిద్ధంగా ఉండాలి. దంచిన ధాన్యం రెడీగా ఉంచితే దాడి చేసే ఎలుకల్ని వెంటాడే పిల్లుల దండు తిరుగుతుండాలి. అదో అలాంటి పెట్టి పుట్టిన ఇంట్లోనే అవి పెరుగుతూ ఉంటాయి. అగ్రహారాల్లోనే విహారయాత్రలు చేస్తాయి. పిల్లికి బిచ్చమేయని "అలగా" వీధుల్లో అవి ఆనందపడలేవు. పాలు పెరుగు వాసన లేకుండా పెరగలేవు. 'అన్నం పర బ్రహ్మం' అంటూనే విస్తరి పడేస్తే పది పిల్లులకి సరిపడా విందు లభిస్తుంది. అదో అక్కడే భుక్తాయాసం తీర్చుకుంటాయి. మూతికాలే వేడిపాలైనా ఫరవాలేదు. పుల్లనిదైనా పెరుగు కోసం పరుగే. వెన్న నెయ్యితో చేసినవి



**అందకుండా ఉట్టిలో పెట్టి దాచినా- సమయం దొరికినప్పుడల్లా ఉట్టికెక్కో, ఉట్టిని తట్టో పడదోయాలనే చూస్తాయి. పదిమంది ఎదురుగా ఉన్నా కళ్ళు మూసుకొని పాలు తాగే చౌర్యం కూడా సెబాసే. దొంగపిల్లి అని ముద్దుగా పిలవాలేగాని పిల్లి దొంగది అని గొంతెత్తి అనకూడదనిపింపచేశారు.**
**నిజానికి పిల్లి సాధు జంతువు అన్నవాడు ఉన్నవాడే. తనలాగే పాలు పెరుగు తినే పిల్లిని సాధువనడం తనని తాను అలా భావించుకోవడమే. పిల్లిని ఉదహరిస్తూ తన్ను తాను సాధువుగా ప్రచారం చేసుకోవడమే.**

ఏవైనా ప్రీతికరమే.

అందకుండా ఉట్టిలో పెట్టి దాచినా- సమయం దొరికినప్పుడల్లా ఉట్టికెక్కో, ఉట్టిని తట్టో పడదోయాలనే చూస్తాయి. పదిమంది ఎదురుగా ఉన్నా కళ్ళు మూసుకొని పాలు తాగే చౌర్యం కూడా సెబాసే. దొంగపిల్లి అని ముద్దుగా పిలవాలేగాని పిల్లి దొంగది అని గొంతెత్తి అనకూడదనిపింపచేశారు.

నిజానికి పిల్లి సాధు జంతువు అన్నవాడు ఉన్నవాడే. తనలాగే పాలు పెరుగు తినే పిల్లిని సాధువనడం తనని తాను అలా భావించుకోవడమే. పిల్లిని ఉదహరిస్తూ తన్ను తాను సాధువుగా ప్రచారం చేసుకోవడమే. లేకపోతే మీరెప్పుడైనా ఎలకనో, ఉడతనో, మరో పక్షినో, పెద్ద కీటకాన్నో వేటాడేప్పుడు చూశారా? ఎంత క్రౌర్యం. చీకట్లో వెలిగే దాని కళ్ళు, పాలు దాగేప్పుడు కనపడని దాని రెండు కోరలు! గీ పెట్టి అరిచే ఎలకని పట్టి చంపేప్పుడు దూదిలా కనిపించే దాని మడమల క్రూరత్వం!

చప్పుడు కాకుండా నడిచే దాని పథకం ఎప్పుడూ హింసే. పాలు పెరుగు తిన్న కడుపుకి ఎలుక మాంసం నంజుడు లేకపోతే అది పిల్లి అవుతుందా? పారమార్థిక లౌక్యం, ఐహిక లౌక్యం ఒక్కచోటున్నా తప్పుకాదనే హిపోక్రసీకి ప్రతినిధి పిల్లి. పిల్లుల్ని ఏడిండ్లు ఎందుకు తిప్పుతుందో ఎవరైనా గ్రహించారా? ఎవరింట్ల పాలు పెరుగువాసన వస్తుందో ఉగ్గుపాల వయస్సప్పుడే వాటికి చూపడానికి. క్రౌర్యానికి శౌర్యం అని కల్తీ కితాబు. తిన్న ఇంటి వాసాలు లెక్కబెట్టుకున్నట్లు, ఎవరితో స్నేహం నటిస్తారో వాళ్ళకే ఎసరు పెట్టాలనే నీతి అందరికీ తెలియదు.


శ్రమను దోచుకోవడానికి తెలివి, యుక్తి ఉండాలనేది 'సాధు' నీతి. అదే పిల్లి పాటించే పద్ధతి. అందుకు- రోజూ హింసచేస్తూ నాన్‌వెజ్ మెనూ ఇష్టపడే పిల్లి అంటే చాలా పిలకలకి మోజు. నేటికీ కనిపించే రివాజు. పిల్లిని చూసి అనను గాని ఒకప్పుడు వాళ్ళకి నాన్‌వెజ్జుకి బహిరంగ లైసెన్స్ ఉండింది. ఇప్పుడు మాత్రం అందరిముందు పెరుగన్నం- చాటుగ నాన్‌వెజ్ అలవాటుపడిన శాకాహారులదీ పిల్లి లాంటి స్వభావమే.

పిల్లిది నిశ్శబ్ద భాష. పిలకలది వాగ్యుద్ధభాష. అరిచీ అరిచీ- చెప్పీ చెప్పీ హింసని అహింస అనీ, అసాధుని సాధువనీ బొంకులాట. వీళ్ళు "పిల్లిని చంపితే బంగారుపిల్లి చేయించినా పాపం పోద"ని మనువుతోనో, ఆయన మనువడితోనో చెప్పించారు. ఇప్పటికింకా అదే వేదం. ఇతి మార్జాలీయం.

## శునకాశ్వాసం

ఇంటికుక్క ఇంట్లోనూ బయటా నాన్‌వెజ్జే. అది కాపలాకే పరిమితం. పిల్లిలా వేటాడి రక్తం తాగదు. పెట్టిందే తింటుంది. తిన్నదేదో దాన్నే ప్రేమిస్తుంది. పిల్లిది ఇంటి బతుకు. కుక్కది ఊరిబతుకు కూడా. ఇళ్ళల్లోనే కాదు ఊళ్ళోకి కూడా దొంగని రానివ్వదు. కొత్తమనిషి వస్తే పదిమందికి వార్త చేరవేస్తుంది. వెలుతురులో పాలు, చీకట్లో నెత్తురు- పిల్లిలాగా దొంగ బతుకు కాదు కుక్కది. ఇంటి వెలుపలే దాని పలుకు. కులుకు. శ్రమక్షేత్రమే దాని బతుకు. పెట్టింది తిని చెప్పింది చేస్తుంది. గలగల మొరిగి గడగడలాడిస్తుంది.

**పూర్తిగా ఆశ్చర్యకరంగా అనుకున్నది నెరవేర్చే అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం**
మీరు అనుకోకుండా ఏమైనా ఇబ్బందులలో చిక్కుకున్నా బాధపడవలసిన అవసరం లేదు. వెంటనే మా ఆశ్రమం ఉంగరం పొంది ధరించుట లేదా మీ వద్ద ఉంచుకొనుట ద్వారా ఇది మీరు కోరుకున్న పురుషుడు లేదా స్త్రీ మనిషినీ మీ వైపు ఆకర్షిస్తుంది. మీరు ఎవరి పేరు ఉచ్చరిస్తారో వారు ఎంతటి కఠిన హృదయం కలిగిన వారైనా మీ పాదాల చెంత దాసోహం అంటారు. ఇంకా వారు మీ ఇష్ట ప్రకారం వ్యవహరిస్తూ నడుచుకుంటారు. వ్యాపారంలో లాభాం, పరీక్షలలో విజయం, మనసుకు నచ్చిన వివాహం, పుత్ర భాగ్యం, లాటరీలో బహుమతులు, ఇంట్లో గొడవలు, అనారోగ్యాలు, అప్పుల సమస్యలు మొదలైన ఇబ్బందుల నుండి విముక్తి. ఆరోగ్యం విషయంలో విజయం, పోగొట్టుకున్న వస్తువులు దొరుకుట, ఇంట్లో సుఖ సంతోషాలు, ఇలా మీరు దిన దిన ప్రవర్ధమానంగా పురోభివృద్ధి చెందుతూ, అన్ని పనులలో విజయం సాధించేలా చేసి ఈ అద్భుత సిద్ధ ఉంగరం ఇప్పుడు మా ఆశ్రమ విశేష యజ్ఞం సందర్భంగా కొద్ది రోజుల వరకు ఉచితంగా పంపించబడుతున్నది. దీనిని కావాలనుకొనే వారు తమ పేరు, చిరునామా మరియు 1 నుండి 9 లోపల ఒక అంకెను మరియు మీ జన్మ దినాంక మరువకుండా మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాం. మీరు సంప్రదించవలసిన చిరునామా
ADD PUJA ASHRAM (H)
PO KODERMA PIN - 825410 (J.H)




చేసిన శ్రమకు వీపు తడిమితే చాలు! తలవంచి మెడకి బెల్టుని ఆహ్వానిస్తుంది. పశువుల మందకీ, ధాన్యం కుప్పకీ, మాగాణానికీ అది కాపలే. వేటాడే మనిషికి అది సహకారమే. శ్రమజీవి గూడులో రాత్రీ పగలనక కష్టిస్తుంది. నలుగురి కోసం ఉత్పత్తి చేసే పనిపాటల వారిపట్ల అచంచల విశ్వాసం.

కుక్కల్ని పెంచడం "శాస్త్రీ"యం కాదు. పారాయణకో, ప్రవచనాలకో వెళ్ళే వారి వెంట కుక్కలు నడవగూడదు. అడుక్కునేవారి వెంట గతికెవారుండరాదు. తట్టాబుట్టా పట్టి పదిమందికి అన్నం పెట్టేవారి వెంటే గజ్జెలగుర్రంల్లా నడుస్తాయి కుక్కలు. విశ్వాసానికి మారు పేరు. మనిషి విశ్వాసం చూపాలంటే కుక్క జన్మెత్తాల్సిందే. అదొక్కటే ప్రపంచంలో మనిషి సాధించలేని విద్య. వరించని కోర్కె. కుక్కని చంపాలంటే పిచ్చిది అనాలట! ఏ మనిషినైనా చంపాలంటే అదే విధానం పాటించాలి. కుక్కది మొరిగే భాష. యజమాని కనుసన్నల్లో మెదిలే భాష.



పిల్లి ఇంటిని విడవచ్చు. కాని కుక్క మనిషిని వదలదు. పొలాలకీ, యుద్ధాలకీ, నేరస్థుల అన్వేషణకీ, దొంగల ఆచూకీకి జంతునేస్తం!

పిల్లి లేకపోయినా మనిషి హాయిగా బతుకొచ్చు. శునకం లేకపోతే మనిషి బతుకు కుక్కలు చింపిన విస్తరే!

అందుకే స్వభావంలో ఎలుక పిల్లిది జాతివైరం.

ఏ మూల ప్రపంచంలోనైనా కుక్కలకి లేనిది హిపోక్రసియే. అందుకే పిల్లికీ కుక్కలకి వ్యవహార వైరం కూడా!

కుక్కలున్న ఇంటిలో పిల్లి మసలేదు.

కాని ఎన్నికల కోసమే త్యాగాలు చేసే రాజకీయ పార్టీల్లో, ప్రగతివాద శిబిరాల్లో సైతం పెంపుడు మార్జాలాలు, విశ్వాసం గల శునకాలూ ఉంటాయి.

నిజమైన పిల్లులు కాకపోయినా- ఆ మనస్తత్వం సాంస్కృతిక రంగంలో వినిపిస్తుంది.

నిజమైన కుక్కలు కాకపోయినా- పోరాట రంగంలో ఆ మనస్తత్వం కనిపిస్తుంది.

అనేక పిల్లుల మధ్య ఒకటీ అరా కుక్కలు సాంస్కృతిక రంగంలో ఉంటాయి. అవి జనం తరపున 'నోటి' పాటతో పారాహుషార్ అంటాయి.

యుద్ధరంగాల్లో ఏనాడూ పిల్లులుండవు. ఒకటీ అరా ఉన్నా అవి 'డిజాతిపై' ఐ శునకాలుగా మారాల్సిందే. యుద్ధరంగాన్ని తాకి ఉన్నా వీరమరణం చేరేవరకు సందేహంగానే ఉంటుంది. పిరికితనంతో పిరికివాళ్ళ బృందం తయారుచేస్తారు.

మనసు అగ్రహారికయై తనువు శ్రమక్షేత్రంలోనైతే ఈ దేశంలో విప్లవాలు పుట్టవు. పుట్టినట్లు భాసింపచేస్తాయంతే.

మనం పిల్లుల్నీ, కుక్కల్నీ సమంగా ప్రేమించాల్సిందే.

ప్రేమకి తరతమ జాతి భేదాలు వద్దనుకునేవాళ్ళం - జీవకారుణ్య జీవులం.

ఐతే!

ఇప్పటిదాకా అగ్రహారాలదే గెలుపు.

మనం ఇకముందే వైపన్నది అసలు కిటుకు.

అగ్రహారాల్ని తరిమి శ్రమక్షేత్రాలు గెలుస్తాయా!

శ్రమక్షేత్రాల్ని అణిచి అగ్రహారాల కౌటిల్యామే బలపడ్తుందా?

జంతువులే కాదు- మనుషులందరూ ఒకటైయ్యే దేశీతత్వాలు, సూత్రాలు పెరగాలి.

అగ్రహారాల పంచతంత్రం కథలు కంచికి పోవాలి. శ్రమక్షేత్రాల ప్రజాతంత్ర రాగాలు ఆకాశం నిండాలి!

## ముగింపు

పిల్లిపిల్ల కుక్కతల్లి పొదుగు చీకుతూ కంచంపొత్తుని కల్లచేస్తుంది. కాని మనిషి మాత్రం తాను నిర్మించిన కంచెల్లో తానే బంది. బందిఐన మనిషి మొదట బంధనాలు తెంచుకోవడమే మొదటి విప్లవం. ఆ తరువాతే అసలు విప్లవం! అది నెరవేరాలంటే పిల్లులు కాదు- విశ్వాసం నిండిన కుక్కలు మనవెంట ఉండాలి! దొంగచాటు దెబ్బల నుండి రక్షించుకోవాలి. ●

**కుక్కల్ని పెంచడం "శాస్త్రీ"యం కాదు. పారాయణకో, ప్రవచనాలకో వెళ్ళే వారి వెంట కుక్కలు నడవగూడదు. అడుక్కునేవారి వెంట గతికెవారుండరాదు. తట్టాబుట్టా పట్టి పదిమందికి అన్నం పెట్టేవారి వెంటే గజ్జెలగుర్రంల్లా నడుస్తాయి కుక్కలు. విశ్వాసానికి మారు పేరు. మనిషి విశ్వాసం చూపాలంటే కుక్క జన్మెత్తాల్సిందే. అదొక్కటే ప్రపంచంలో మనిషి సాధించలేని విద్య. వరించని కోర్కె. కుక్కని చంపాలంటే పిచ్చిది అనాటల! ఏ మనిషినైనా చంపాలంటే అదే విధానం పాటించాలి. కుక్కది మొరిగే భాష. యజమాని కనుసన్నల్లో మెదిలే భాష.**